విడి ప్రతి ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ నవంబరు 25 వ తేది 1935 సోమవారము అర్ధ సం॥ చందా రూ. ౩

సంపుటము ౧౦. | తూపుబజారు, హైదరాబాదు - దక్కన్. శా. శ. ౧౮౫౭ శ్రీ యువ సం॥ కార్తీక బ॥ ౧౪ సోమ వారము. హి ౨౦ ౧౩౪౫ ఫ. | సంచిక ౫౪

అక్కన్న మాదన్నలు

ఇటీవల బేంద్రే అను మహారాష్ట్ర విద్వాంసులు "గోవల్‌కొండా చ్యాకుతుబ్షాహీ" అను మహారాష్ట్ర గ్రంథమును ప్రకటించినారు. అందు కొంతభాగము ఇంగ్లీషులో గూడ వ్రాసినారు. "హదీఖతుల్ అలం" అను పార్సీ గ్రంథములోని కొన్ని భాగములను, వ ఖాయె గోలకొండ అను ఫార్సీ చరిత్రలోని కొన్ని భాగములను కర్నల్ మెకంజీగారి అక్కన్న మాదన్నల కైఫీయత్తును ఇంగ్లీషులో నువదించినారు. కర్నల్ మెకంజీగారి అక్కన్నమాదన్నల చరిత్ర మూలము ఇంగ్లీషులో నిది. " Col. Mackenzie's collections No. 25, Mss. Class II Telugu Mavasel Valenly. Madras Records. Cal. India office Library " పై భాగమునుండే ఈయిరువురి మంత్రుల చరిత్రను ఉద్ధృతము చేయుచున్నాను.

సు. ప్రతాపరెడ్డి.

ప్రతాపరుద్రుడు రాజ్యము చేసిన ఓరుగల్లు పట్టణ సమీపమున అనుమకొండకలదు. అచట భానూజ పంతులు- (Banoojupantoolu ఈపేరునే భానూపంతు అని బేంద్రే అనుచున్నారు—అను బ్రాహ్మణుడు నివాసము చేయుచుండెను. అతనిభార్య భాగమ్మ. ఈదంపతులకు నలుగురు కుమారులు. వరుసగా అక్కన్న, మాదన్న, విస్సన్న, [ఇతనిని విశ్వనాథ అని బేంద్రేఅనుచున్నాడు] మృత్యుంజయుడు అని వారిపేరులు. భానూజ పంతులు ఆపరగణాయొక్క అమిల్ క్రింద మాల్గుజారీ వసూలు చేయు అధికారిగానుండెను. అతడు తనపుత్రులకు ఉపనయనము చేసి, వివాహములుచేసి వారికి హిందవీ [హిందీ] ఫార్సీ, భాషలు బాగుగా నేర్పించెను. పెద్దవారైన అక్కన్న మాదన్నలు విద్యాభ్యాసానంతరము హైదరాబాదులో తానీషారాజ్యము చేయుచుండ నుద్యోగార్థులై వచ్చి అనేక ఉమరావులను [అమీర్లను] ఇతములను వా్రశయించిరి. క్రమేణ తానీషామంత్రులలో నొకడగు పర్జన్ దాస్ (Purjandas) అనువానివద్ద ఆశ్రయము దొరికెను.

ఇట్లుండ ఢిల్లీ పాదుషా యాజ్ఞచే అచ్చట "ముతసద్దీలు" తానీషాకొక కొన్నర్షపై ఖాయిశ్ "ఇనాయత్నామా" వ్రాయవలసి వచ్చెను. ఢిల్లీని సిరాతో అక్షరములు కానరానట్లుగా తానీషా ముతసద్దీల చాతుర్యమును పరీక్షింపవలెనని తలచి వ్రాసిపంపిరి. తానీషా జాబును మడచి యక్షరములే లేని వింతపత్రమును తన ముతసద్దీలకును, ఇతరాధికారులకును చూపి చదువమనెను. ఎవ్వరును చదువజాలనందున తానీషాను విచారము కలిగెను. చౌద్రీలను పిలిచి హైదరాబాదులోని పన్నెండు వీధులలో కవ ఒడిననారకందరకును చూపించి యెవరైన చదువగలరేమో విచారించుమనెను. ఇంతటితో తృప్తినొందక; కొత్వాలును పిలిచి యీ ప్రకారము చాటించెను. "ఎవ్వరైన యీ జాబును చదువగలిగిన వానికి బహుమానము యియ్యబడును."

నాలుగుదినములు గడిచెను. ఎవ్వరును చదువజాలరైరి. ఈ ప్రాసీలావార్తను సుల్తానుకు తెలిపిరి. ఇంతలో అక్కన్న, మాదన్నలకీవార్త తెలిసెను. మేము చదువుదుమని చెప్పిరి. అయితే ఆ జాబులోని వార్తలు స్వయముగా సుల్తానువద్దనే వినిపింతుమనిరి. మహానందముతో నీవార్తను చౌద్రీలు తానీషాకు వినిపింపగా వారికి పల్లకీ పంపి పిలిపించుకొనెను. తానీషావద్దకు వచ్చినతర్వాత వారు తనితో నిట్లనిరి. "తాము ఖిలావత్ ఖానా (Private room) లోనికి వచ్చిన తమకీజాబును చదివి వినిపింతుము."

అక్కన్నమాదన్నలు ఒకగంగాళములో నీరు తెప్పించి జాబును అందుంచిరి. వెంటనే కాగితము అక్షరములన్నియు స్పష్టముగా గనబడెను. తానీషా జాబుయొక్కవృత్తాంతమును వినిపించి అద్వితీయముగా మరల జవాబు వారిచే వ్రాయించి తనవాగ్దత్తముచొప్పున వారికి మంత్రిపదవులనిచ్చెను. మరియు ఏనుగులు, పలాయత్, నౌబత్ మున్నగు గౌరవముల జరిపించెను. అమీర్లందరును క్రొత్తమంత్రులకు నజరానాలిచ్చుకొనిరి.

అక్కన్న మాదన్నలు అధికారము లందిన తర్వాత అనేక దేవాలయములు కట్టించిరి. తమ విగ్రహములుకూడ దేవసన్నిధిలో నిర్మింపజేసిరి. కాశీరామేశ్వరములందును, అశ్వత్థము మధ్యమందు పవిత్రస్థలములందును అనేకసత్రములు కట్టించి అన్నదానముకు కేర్పాట్లు చేసిరి.

నాలుగు వేలలోని ప్రతి గ్రామమునందును అమానీగా సేద్యములు చేయించి పన్నులవృద్ధిచేసి గ్రామముల ఆబాదిచేసిరి. అనేకులకు ఇనాములిచ్చిరి. తానీషాకు సర్వకాలములందు తమరాజ్యమందును ఇతరత్రను జరుగు విషయముల (అఖ్బార్) తెలుపుచుండిరి.

కొంతకాలమైనపిమ్మట మాదన్నగారు హనుమకొండలనుండి తన తల్లిదండ్రులను తమ్ములను పిలిపించుకొనెను. విస్సన్నను బక్షీగిరి (సేనాధిపతి) గా చేసెను. మృత్యుంజయుని దేశ్‌పాండ్యా [కార్యకర్త] గా చేసికొనెను. [మాధవపంత] కోనేరుభట్టును పురోహితునిచే ముహూర్తము నిర్ణయించి సాహూబంద లో [నగరమునకు తూర్పు దిక్కున] మాఘ శు ౫ బు. ౧౫౯౭శకము [౧౬౭౫ జనవరి ౧౬ క్రీ.శ] నాడు గృహమునకు శంకుస్థాపన చేయించెను. అనేకమందిని ఏర్పాటుచేసి ౩ నెలలలో ఇంటిని కట్టించి వైశాఖశుద్ధనాడు [శ. ౧౫౯౭] గృహప్రవేశము చేసెను.

ఢిల్లీలో ఔరంగజేబునకు గోలకొండ వార్తలు తెలిసెను. అచ్చట చతురులైన బ్రాహ్మణులు మంత్రులని తెలిసి కుపితుడై ఒకలక్ష గుర్రములు, ఒకలక్ష కాల్బలమును వెంటబెట్టుకొని గోలకొండను ముట్టడించెను. తానీషాతో నాలుగు నెలలు ఎనిమిది దినములు యుద్ధము చేసెను. తర్వాత గోలకొండలోనికి ప్రవహించు నొకవాగనుమళ్లించి అదిగోటలోనికి పోవుతావున మందుగుండు నింపి అంటించి గోడలు పగులజేసెను. అక్కన్న మాదన్నలిదిచూచి ఒక్క రాత్రిలోనే యాభాగమును మరల కట్టించిరి మరియు దానివద్దకువచ్చిన సేనలనన్నింటిని హతముగావింపజేసిరి. ఔరంగజేబు విచారగ్రస్తుడయ్యెను. అక్కన్న మాదన్నలు మంత్రులుగానున్నంతకాలము గోలకొండ పట్టుట కాసిగ నియని తలచి ఢిల్లీకి వాపసుపోయెను.

ఇట్లుండ నొకనాడు అక్కన్న దర్బారునకు వచ్చుచుండగా నొక సందుమూలలో పల్లకీలో నెక్కి రాయ అత్తమత్తరుడు (Raya Atta mattarodoo) ఎదురయ్యెను. అతనుగోట ఎదురను నెదుకవపోరు. అక్కన్న కోపించి అతనిగల్లీ పగులగొట్టించి లన బొంకపట్టెను. ఇది మాదన్నకు తెలిసి అక్కన్నపై చాలకోపించి యిట్లనెను. "ఈరాయ యలమత్త (Yalummatta) మహతన్మయుడిన భక్తుడు. ఇతను ఢిల్లీ పాదుషా పక్షమున ఇచ్చటివార్తల [అఖ్బారు] వ్రాయుటకై నియోగింపబడెను. [ఈ రాయబిరుదు ఈ కైఫీయతులో ఐదు విధములుగా వ్రాయబడినది, [౧] రాయ అత్తమత్తరుడు. ౨. రాయ యుల మత్త ౩ అజల్ల మత్తరావు (Ajalla mattarow) ౪. యెల్లమత్తేయరావు. (Yellumotteyro) ౫ అల్లమత్తరావుఅని వేర్వేరుగా వాడబడినది. "ల" అను అక్షరమునకు ఇంగ్లీషులో సరిగావ్రాయుటవలన భేదము కలుగుచున్నది. అందుచే నికముందు అల్లమత్తరావు అని యొకపేరునే వాడుదము]

అంతనొకనాడు రాత్రి అక్కన్న మాదన్నల స్వప్నములో "ఎల్లమ్మ" వచ్చి, ౧౦ఏండ్లు ముగియవచ్చినవి. ఇంక మీయింటినుండి పోవుచున్నాను. అని చెప్పి అంతర్ధానమయ్యెనట.

మరునాడు మాదన్న యింక సుదినములు అంత్యమగా మన్నవనితలచి కోయిలకొండ, హుసనాబాదు, రాజగోపాలపేట అను మూడు పర్గణాలను తన తల్లిదండ్రులకును తనకడపటి యిద్దరి తమ్ములకును జాగీర్లుగా నిచ్చెను.

ఇకనాడు మాదన్న స్వయముగా అల్లమత్తరావు కోపోపశమనార్థము అతని యింటికిపోయి ప్రార్థించుకొని సఖ్యమయ్యెను. అల్లమత్తరావు సుల్తాను తానీషాను అక్కన్న మాదన్నలకు భేదము కల్పింపదలంచి ఢిల్లీ పాదుషా ఔరంగజేబునకు అక్కన్న మాదన్నలు వ్రాసినట్లు రమ్మనియు, ఋష్యగోట స్వాధీనము చేతుమనియు రహస్యముగా వ్రాసి సవార్లను బంపి బాటలో వారిని పట్టితెప్పించి ఆజాబును తానీషాకు చూపించి తన మంత్రులకపటమును వెల్లడించి తినని ప్రకటించెను. తానీషాజాబులోని వ్రాతమాద మాదన్నవ్రాతవలెనే యుండుటచే నమ్మి తుడై అన్నదమ్ములఇద్దరిపించి నాటునుంచి వా మాధానమడిగెను. వారు తమునిర్దోషిత్వమును నిరూపించి, అల్లమత్తరావునను తమకుపనుగల ద్వేషమును చెప్పి శాంతపరచిరి.

అల్లమత్తరుడింకొక యుక్తిపన్నెను తానీషా జనానాలోని పరిచారికులను లోబరచుకొని వారిచేతనమలిచ్చి బ్రాహ్మణ సోదరులను జంప బురికొల్పెను.

అక్కన్న మాదన్నలు తమకాలము సమీపించినదని ఒక్కవారములో నొక మహేశ్వరాలయముకట్టించి అందు పూజార్థమై పామూరి విఠలరాముని ఏర్పాటుచేసి ప్రతిదినము ౫౦౦ బ్రాహ్మణులకు భోజన మేర్పాటుచేసి దానపత్రమిచ్చిరి. తాముస్వయము "రేపాల" పల్లకీ యెక్కి ౧౦ గంటలవేళ ఆదేవాలయమునకువెళ్లిరి. అల్లమత్తరుడిదే సమయమని సోదరులను సంహరింప సర్దారులను ఇవరులకు అందముగా కొందరి సిద్ధపరిచి ప్రోత్సహించుకొని అక్కన్న మాదన్నలు దేవాలయమునుండి వచ్చి దర్బారుకుపోయి తిరిగి వచ్చుచుండగా వారితలలను వారియిద్దరి యాటిచేసిరి. సుమారు ౧౦౦౦ మంది బ్రాహ్మణులచంపిరి. ఈవార్తలు విని అక్కన్నమాదన్నల భార్యలు బావిలోపడి మరణించిరి. అక్కన్నకొడుకు మల్లికార్జునుడను ౨ ఏండ్ల బాలుడు. ఒకదాసి ఆబాలుని బట్టలలో దాచి రహస్యముగా కిటికీగుండా పారిపోయి నాసక్ అను బాదీయింటికిగొనిపోయెను. నాసక్ అక్కన్నకుమిత్రుడు. ఆబాలుని వాని వద్దవదలి ఆదాసియు ఆత్మహత్య చేసికొనెను.

తానీషాకీవార్తలన్నియు తెలిసెను. విషాదములో మునిగి పశ్చాత్తాపపడెను. రాజ్యవ్యవహారముల విచారించుటకు మహలునుండి బయటవచ్చుటమాని వేసుకొనెను. ఔరంగజేబునకు అక్కన్న మాదన్నల హత్యావార్త తెలిసినవెంటనే యునక గోలకొండ సులభసాధ్యమని గొప్పసైన్యముతోవచ్చి ముట్టడించి తానీషాను ఖైదుచేసెను.

[హదీఖతుల్ ఆలములోని అక్కన్న మాదన్నల వివరములు భేదముగానున్నవి. అవి మరొకతడవ వ్రాయుదుము.]

మా చిన్నకథ

కలిసుమండీ

పేపరుచదువుతూ ఘుంగవ్రుడు సెలవిచ్చిందేమంటే......"కూలి నాలిచేసి గుల్లాము పనిజేసి, తెచ్చి పెట్టునేని మెచ్చునాలు, చిక్కిన్నవేళ చీకాకుపరచురా ...." అది ఇరువదవ శతాబ్దంలో ఏలాగో........చదవండి.

"కలియుగంలో అత్తకు కోడలుకూ సరిపోదంటావా!"

"ఆ! ముమ్మాటికి సరిపడదు. కలియుగంలోనే ఏం! అన్నియు గాలిలోఅంతేకకుండా లి. అందుకనే రామాయణంలో నాకొక గొప్ప ధర్మసందేహానికి కారణం."

"అధర్మసందేహమేమిటో చెప్పు చూతాం!"

"కైకకు మరి సవతులైన సీతకుఏదోరచ్చ జరిగివుండాలి. అందుకన్లే రాముణ్ణి అడవులకు పంపడం. సీతకూడా రాముని వెంట అడవులకు వెళ్లడం ఏర్పడింది"

"సరే. అవిషయం మాబోటి నిరుద్యోగపరిశోధకులకు వదిలేసి, ఈ ప్రపంచంలో సంసారసౌఖ్యాలకు ప్లేగువలె తగులుకొన్న అత్తలను ఏమిచేయాలంటావు!"

"ప్రపంచంలో ఆనందుఅత్తరాలా లేకుండా తుడిచివేయాలి."

"మంచిది. ఇక మా సంగతికివద్దాం. ఇప్పటికే నాశిసెర్బిలో తేలిందేమంటే అల్లుళ్లకు మామలూ అలాగే దాపరించారు. నేనే రాజైవుంటే ఈమామలన్నందర్నీ ఒక్కమారు షూట్ చేయమని ఆజ్ఞాపిస్తాను. తెలిసిందా!"

"అయ్యో! అదేమిటండీ! ప్రపంచంలో మామలూ .. లేకపోతే పిల్లనిచ్చేవాళ్లెవరూ."

"అలాగే అత్తగార్లుఉంటేగా మీ తెగవారికి సంబంధాలు దొరకటం."

"ఒకటేమిటి ... లక్షలు, కోట్లు...అందులో మీ నాయనాగారొ ఘనులు."

"అమాటకొస్తే మీరో. శిఖామణులు...అ ఘనులకు పితామహులు. ఏలాఅంటారా, పైదసిల్లను చేయిస్తానన్న నాగరమేదీ; బుల్లెమ్మాయికి లోలకులమాట అలాగేఉండిపోయిందా! అబ్బాయికి అన్నప్రాసననాడు చేయించి పెడతానన్నది మరిచేపోయారా. ఇహ నావిషయంలో చెప్పనే బన్లే...."

"ఆగు...ఆగు. లిస్టు హిమాలయ పర్వతాల్లాగు పెరిగిపోతే ఏలాగు? ఉద్యోగమంటూ ఒకాటి ఉండాలికొని..."

"అదే...అదేలేదు. పైగా పెద్దపెద్ద కబుర్లు."

"అపూచీ నాదికాదు"

"మరెవరిది? మా నాన్నగారిదా?"

"అత్తరాలా. ఇంకా మళ్లీమళ్లీమాట్లాడితే సకుటుంబపరివారంతో, బంధుమిత్రులతో సహా పోషించాలిసిందే."

"చాలా! ఇంకా ఉన్నారా?"

"ఏమ్నోవ్యవధిస్తే ఆలోచించుకొని జాబితా తయారుచేసి దాఖలుచేసుకుంటా."

"అప్పుడు మొదటివారికేఉపన్యాసచెప్తే"

"ప్రపంచం యింకా గొడ్డుపోలేదు."

"మంచిదే, చూసుకోవచ్చు."

"నిజమేనా!"

శ్రీ మురళీకృష్ణ

"మీరిలా రావనకోసమే వాదిస్తే సబబా? అత్తగారికోటరికం అత్తపోరుఅనేపదాలు నిన్న మొన్నటివికావు. ప్రపంచం పుట్టిన లగాయతు వస్తూవున్నాయి. వేదాలలోనూ, పురాణాలలోనూ, చరిత్రిలలోనూ ప్రబలనిదర్శనాలున్నాయి. కాని మీరుచెప్పేది యెక్కడాకనలేదు, వినలేదు."

"అటువంటి సమస్యలనే మాబోటి పరిశోధకులు కృషిచేసి ఉన్నదిలేదనిపించాలి; లేనిది ఉన్నదనిపించాలి. ఇన్నాళ్లు ఈ ప్రపంచం ఒక్కంటితో నేచూసి అత్తపోరు దుంపతెంపేశారు. నేను ప్రపంచం రెండోకన్నును తెరిపించి Anti-Father-in-law campaign మొదలెట్టి Herr Hitler పై చేంబాదుతా."

"అదేమిటండీ పెద్దవాళ్లను అలా అనొచ్చా!"

"Nonsense! పెద్దవాళ్లేమిటి! పెద్ద దేంట్లో? వయసులోనా బుద్ధిలోనా? లేక గుణంలోనా? ఇప్పటి కాలంలో పెద్దపెద్దకబుర్లు నలికేవాళ్ల, శ్రీరంగనీతులు చెప్పేవాళ్ళ, పెద్ద మనుష్యుల జీవితచరిత్రను లకోస్తే తెలుస్తాయి. మమ్ములు మీఅప్పగారిసంగతి ఆలోచించుమా, శుద్ధ అబద్ధాలకుప్ప."

"అవిద్యతో మీకంటే పెక్కువే చదువురున్నారులెండి. ఐనా సాపం...ఎక్కడిది? మీ రొకచిల్లిగవ్వ ఏలుగెరాయన దగ్గరనుంచి."

"చీమిటి. డబ్బు...డబ్బు. పెళ్లప్పుడబ్బుఎవడికొక్కవాలి. పక్కనుకొడితే రాఁవ్రూ? మాట...మాట కావాలి అ మాటమీద నిలబడాలి"

"మీకే మాటయిచ్చి నిలకబడలేదో చెప్పండి చూతాం!"

మమ్మాటికి నిజం."

""సరే, నాపెట్టెలలో బట్టలు సదు."

"మీరంటూ ఏదీ ఇక్కడ ప్రత్యేకంగా లేవు"

"సరి. పోతున్నా."

"సుఖంగా పోయి రావచ్చు."

"మళ్లీవచ్చేటందుకు!"

"రాకుంటేమా నాయనగాని మీఅప్రసువట్టు కంపడేం."

"ఎందుకూ?"

"మేమొచ్చేదానికి."

"వో హంబాగ్ జానెదో."

"అంటే."

"నాకు తెలియదు."

"సరే. మేమూ యిప్పుడే బయల్దేరుతాం."

"ఎక్కడికి?"

"మీరెక్కడికి?"

"పేట్లోకి."

"మేమక్కడికే."

"ఇప్పటినుంచీ యెవరికివారే యమునాతీరే." అంటూ యింటిబైటికి నడచిపోతూంటే మాఆవిడ ఉత్తరీయంపట్టుకొని వెనక్కి లాగింది. ఉత్తరీయంలాక్కొని హమ్మనిపెట్టాను. రెండు తగిల్చానేమోకూడా—అమ్మయ్యో, అంతపనే! లేదు, లేదు; పొరపాటు. నిద్రలో చెయ్యి పెట్టెలకుతగిలి, అమాంతంగా మామీదపడ్డమే తడవు మాఆవిడలేచి భారతం మొదలెట్టింది. అపాశింగా ఇంటిల్లపాదిలేచారు. అప్పటి నా అవస్థఏమనిచెప్పేది? ఏలాగోఓలా వాళ్లనందరిని సమాధానపరచినా మా ఆవిడమాత్రం ఎందుకో నమ్మలేదు. ఏదో ఇందులోకిటుకుందనే

౧-౨ వ పేజీ తరువాయి

ఇటాలీయులాక్రమించుబంధారము, పాక్రపైబడి తేమదా నినిస్వాధీనపఱచుకొనినట్లెరుగు. కానిఅటుకఁదగకములలోనిత్రిపోల్లాదూరందగ్గఱనుఅనుకలుగజేయుటకై ఇటాలీయులు ప్రయత్నపడుచున్నారు. బోనపార్టీయాంసేనలనుముట్టడించుకట్లైతమర్మములు. ఇటాలీయులు చేయుచున్నారు ఘట్టడింపబడునమభీతిచే గాసునయాం నదిపై ఆమోదము జెలుపువారులున్నారని నోము కుండినవచ్చిన ౯౦౦ సంబంధవార్తవలన తెలియుచున్నది

అ.మెటనుమానం: నేనుమైనా నిద్రలోపలవరించానాచెప్పా. ఇంతకూనిజం ఎవరికి సరిగా తెలియదు మీమతప్ప. మిమ్మల్నునమ్మి నాకలంకా తలా.నా. తప్పనండా ఒప్పచెప్పా. కాని ....

కలసుమండీ పౌరజనేరు

ఏ కాలమ్ (?)

ఉమర్ అలీషాసాబ్ గారి పెప్పెపెకారులు

అసలు కృష్ణాపత్రిక పై సాహెబులవారి జాబు ప్రకటించుటయె అత్మగౌరవమునకు లోపము. మొన్నటి -వ సనంబరునాటి కృష్ణా పత్రికలోని సాహెబులవారిజాబు జూచినతర్వాత వారిని నేను పూర్వమెంత గౌరవించి మంచి వారు సౌమ్యులు సర్వమత సమదృష్టికలవారు అని యెంచియుంటినో అవన్నిటికిని ఇప్పుడు విరుద్ధాభిప్రాయుడ నైతిని. ఇంతవరకు వారి నైజతత్వము నాకు తెలియనందుకు సంతసింతునా? సంతపింతునా?

వారువ్రాసిన వాక్యరత్న కరండమును జూడుడు:"హిందువనగా బానిసవాడని అర్థము" "ఆర్యసమాజము మహమ్మదీయమతము చూచి దానివలె వేదశాస్త్రాల కర్థాలు చెప్పుచున్నించిరి" "కాని దయానందునకు సంస్కృతవిద్య చాలినంతలేక అనేక తప్పుఅర్థాలు వ్రాసెను" ......ఇంక క్రైస్తవులన్న నేటికి వారు[illegible] నుండి మత పుస్తకములు పెట్టి స్వాధీనం[illegible] స్మృతిపురాణాగ్నాలలో ఉప్పుపత్రి ఉన్నట్లుగపడదు.........అన్న లోపాలు కప్పుగా చేసినది హిందూమతము. ఇస్లాం మతమునందు ఒకతప్పు కూడ లేదు. కావున అంబేద్కర్ మహమ్మదీయుడైతే నే అతనిజాతి అతని చండాలత్వము పోయి తరించగలడు."

ఇది మన మౌల్వీసాబుగార్కిచ్చిన సారాంశము. ఈ వ్రాత అబద్దములతోడను, [illegible] ము తోడను. పరస్పర విరుద్ధ వ్యాసములతోడను, సంస్కృతా జ్ఞానముతోడను. [illegible] మున్న తపదమంచుచు [illegible] ముల దూషించునది [illegible]

ప్రతివానికి తన మతము [illegible] [illegible]

[illegible]

[illegible] ఆసిన బురదలో పుట్టినది. [illegible] అనియరము చేయవచ్చును. భోజనమప్పుడు [illegible] పండితపుత్రుడు [illegible] కేళిలో పలికినభార్య పలుకులకలరి [illegible] నీటనేగాన్పని పనులు చేయుంచి [illegible] తనభార్య తల్లిప్రసువాయునట్లుగా [illegible] లతో మోదినరాజును [illegible] సమాసమును తదర్థమును వినిన జ్ఞాపకము వచ్చుచున్నది. నా వార్థములలో వారికిరప్ప వాము, కోతి గుర్రము, ఇంద్రుడు మున్నగు అర్థములు చెప్పకొని దొంగఅని యెన్నగును చెప్పకపోయిరి. పాహాహో! పాణినీ నీవెందున్నావు. ఓహో యాస్కా-జీ! నీ నిరుక్తము తల్లక్రిందగుచున్నది.

"హిందువనగా బానిసవాడట" ఎవ్వరన్నారు? మౌల్వీసాహెబులే! వారికి సమాసము చెప్పినట్లుండు హింసాయాం ధాతునకు "హింసాయాం దూయతే" హిందూ [illegible] అనగా హైన్యమును నిషేధించునట్టి సర్వోత్కృష్టమతమని దీనియర్థము, అసలు ఈపదము సింధు అనుదానినుండి వచ్చినది పార్సీసోదరులు పూర్వముహింద్వుతే. పార్సీలో సంస్కృతి సకారము హకారముగా మారుటచేసి సింధూ దేశజనులను హిందూదేశజనులనిరి. అంతేకాని బానిస "గులాం" అని హిందూపదమునకు అర్థము మన మౌల్వీగారికం టెవారి తలలోతప్ప ఇతరత్ర లేదు.

ఆర్యసమాజము మహమ్మదీయ మతమునుండి అర్థాలుచెప్పుటను నేర్చుకొనినదట. సంతోషమే. ప్రపంచమతములోని [illegible] మహస్సువుల గ్రహించుమతమే యుక్తమమతము. అయితే శ్రీమద్దయానంద సరస్వతుల వారికి సంస్కృతవిద్య చాలినంతలేదట. మొట్టమొదట కగవలసినదేమన ఉమర్ అలీషాగారికన్న హెచ్చుగా మహర్షి దయానందులవారికి తెలిసియుండెనట. రెండవదేమన ఉమర్ అలీషావంటి శతసహస్ర పండితులకలిపి శ్రీ దయానందసరస్వతీ భగవత్పాదులవారితో తూకము చేసిన భగవత్పాదుల దిక్కే ముల్లుమూపునట మను గ్రహించవలెను. ఆయన పాండిత్యమును దురాగ్రహముతో కయ్యములతో [illegible] తప్పుపట యత్నించిరన్న అది శ్రీ మహర్షులవారి నిర్వాణానంతరమే.

క్రైస్తవులవి మతపుస్తకములట. అవి వంద యేండ్లనుండి సాగుచున్నవట. ఇప్పుడు మన అలీషాసాబ్ గారు గ్రొత్తపుస్తకము [illegible] న్నారు. మొదటి ప్రకటనపత్రమే యింతము [illegible] యింత ఆకర్షణీయముగా, కన్నులకు మిరుమిట్లు కొలిపి మెరపును స్పష్టము చేసి, [illegible] గాంభీర్యము తెరలించువదై యున్నది.

అన్నిలోపాలు కప్పగా చేరినది హిందూమతనట! అవును పసిరికరోగికి ప్రపంచమంతయు పచ్చగనే యుండును. గున్నగూబకు సూర్యుడంధకారమే. [illegible] తెలియకున్న తెలిసినవారి వ్రాతలైన చదువవలెను. మాక్సుమూలర్, డ్యూసన్, షోపంహోర్, సిల్వన్ లెవి, జకోబీ, కీత్, వంటి వందలకొలది పాశ్చాత్య పండితుల అభిప్రాయములను చదువరాదా? (సాహెబ్ గారికి ఇంగ్లీషు వచ్చునో రాదో!), అన్ని లోపాలతోనుండు నీ మతమును వేలకొలది అమెరికనులు ఏల వివేకానంద అభేదానందులచే బోధితులై స్వీకరించిరి.

ఉమర్ అలీషాకవిగారూ! తమరు పాండిత్యమున్నదా. ఉండిన దయానంద మహర్షులను తప్పుపట్టగలరా? వారి తప్పిదరములేవేని చూపించగలరా? ఆయన "అనేక తప్పుఅర్థాలు" వ్రాసెను అంటిరికదా? "అనేక తప్పుఅర్థాలు" అనునదెట్టి సమాసము. ఇది తమ సంస్కృత పాండిత్య ప్రకర్షా ప్రకటనము కాబోలు. కాముకొదు తమరిని "ఊర్ధ్వయా కవి గంధభేరుండము" అనవలెనేమో యేమో!

తాము మా మతమునుగ్గూర్చి మాకు మీ వ్రాతలపైననే తిరస్కారముగాని తమ వ్యక్తిత్వముతోగాని, తమ మతముతోగాని మాకు జోక్యములేదు. మేము ఇస్లాము నేకాదు, ఏ మతమునుగాని దూషించువారము కాము. తాము హిందూముసల్మానుల ఐక్యతకు అపకారము చేయుచున్నారనియు, ఇట్టి దూషణ లికముందు చేయజనదనియు, అది దేశమునకు శ్రేయస్కరముకాదనియు హితవు చేయుచున్నాను. "ఒర్మిష్మపి వరంజయు!" అని అనిపి చుకొనకుడు.

ఇట్లు
భా. రా.

"నాటి ప్రేక్షకుని" ప్రశ్నకు ఉత్తరము

గోలకొండ పత్రికలో నే వ్రాసిన వ్యాసమునకు ప్రత్యుత్తరముగా సెప్టెంబర్ ౩౦తా. నాటి గోల్కొండపత్రికలో "హరిజనవిలాపమునకు ప్రత్యుత్తరము" శీర్షికక్రింద మదీయాలాపవ్యాఘాతమును సమర్థించిన "నాటి ప్రేక్షకుడు" నాయాలాపమునకు తగు సమాధానము చెప్పక నిర్హ్యాభావ సంకల్పిత ప్రతివాదములను గుప్పించి పరస్పరసంఘ ద్వేషాహంములగు నాక్షేపణలపాదించుటయు, యుక్తిహీనములగు సందర్భములుగా వ్రాయుటయు, సర్వకులయ్య "మతము సాంఘికము"అను ఏ రెంటికి విషయవైషమ్యము గనుగొనకుండుటయు శోచనీయమని దోచకపోదు.

నేబుట్టినది క్రైస్తవకుటుంబములోనే మజ్జనముందు క్రైస్తవమతము స్వీకరించుటకు బూర్వము "నాటిప్రేక్షకులు" నికృష్టభావముతో నెన్నిన యా రెండుకులములలో దేనికిని జెందినవాడు కాడు. మరియు "హరిజనుని విలాపము" నుశీర్షిక మదీయకపోలకల్పితము గాదు. అది పత్రికాసంపాదకుల సంకల్పము. ఐనను సంపాదకులనిందితవ్యులు. నేరచించినశీర్షిక "నాటిప్రేక్షకుల హృదయమును భేదించుకొని మందిరమునుండి త్రోసివేయబడిన హరిజనుని నోటబయటబడ్డవాక్యమే. "ఇది వైష్ణవమందిరము కనుక బ్రవేశించుటకు వీలులేదు" అని కొనియెందు చేతనో "శివాలయము"ను నెపమున సెలవియ్యలేదనుమిషచే నాత్మరక్షణ నెమకుచున్నారు. అస్పృశ్యులను భావముతోనే మమ్మును దోలివేసిరిగాని విగ్రహపూజనొప్పకొననివారమని గాదు.

అవియట్లుండనిండు. "క్రైస్తవులు హరిజనులా"యనిరి. బ్రాహ్మలు క్రైస్తవుల నొకకంట హరిజనుల మఱియొక కంట జూచుచున్నారా! మేము మానవులము. వారుసహగమనులని హరిజనులపట్ల నెట్లు వాత్సల్యసహోదరులై వర్తించుచున్నారో క్రైస్తవులపాదసేవ యోగించుకొని మెలగుచున్నారు. కాని యక్రమాన్యాయజులమునకొనుచున్న మీరు క్రైస్తవులను హరిజనులకన్న నధికముగా సంభావించుచున్నారనుట యసమంజసము. అట్టి వైమనస్యమును మేమంగీకరించము. ఏతత్కారణమున సర్వవర్ణ సహానులమున్న, స్పృశ్యాస్పృశ్యాచార రాహిత్యులమున్న, భ్రాతృకార్య తత్పరులమునగు మేము హరిజనులమను బిరుదము నన్వయించుకొనుచైనను, బురస్కరించుకొనుటయైనను గౌరవహీనముగా నెంచము. మాకు మీలామర్యాదలు లేల, అందువల్ల మాకుగల లాభమేమి? వర్ణగౌరవము ముముక్షు సాధనపరికరమా! అదియుంగాక "ఇట్టిహరిజనుల నెందర వెలివేయుచున్నారో" అనుటలో క్రైస్తవులగు మమ్మునే యిట్లు మెలుకజేసి లాఘవపర్చి మందిరముల వెలపలికి దోలివేయదల్చే తాత్పర్యన గొగు హరిజనుల నెందర నెట్టవేయుచున్నారో యని నాయుద్దేశము. కాని హరిజనపదమునే మన్వయించుకొనలేదు. కనుక "నాటి ప్రేక్షకులు" ప్రమాదమున జొచ్చిరనుట స్పష్టమైనా? విగ్రహపూజ మాకు దేవదూషణతో సమానమని నమ్మకము.

ఇక "లాతిజనులు సత్యదేవతా మందిరము బ్రవేశింపగూడదను నియమము ప్రతిపాదింపబడియున్నదా!"యని ప్రశ్నించుటలో నట్టిదేవునికి బాత్రాపాత్రములతో బనియేమి, యని నామతము. మందిరములలోను పాపకర్మకోలు మీకే ప్రవేశార్హతయున్న నాసపర్యాభ్యర్పణలనభినందించు దేవుడు సత్యమూర్తి యగునాయని నాసందేహము. క్రీస్తు అట్టిదేవుడేయగునని మేమర్చించము.

మరియు "నాటిప్రేక్షకులు" హరిజనులు దేవాలయమును బ్రవేశింపగూడదని శాస్త్రములు ఒప్పుమన్నట్లు నివేదించిరి. మానవజాతి కెనసుకూలమై, సర్వసంఘ సంఘీభావ క్షేమమునకు, నిమ్నోన్నత రాహిత్యమున, సర్వజన ప్రతిష్ఠాగమందిరములను దీనజనోద్ధరణమును కల్పింపనియెడల స్మృతి శ్రుతి పురాణధర్మసూత్రాదులెల్ల నాత్మంభరాభిప్రేతములనియే నాయాశయము. మీరు ముక్తి కోరలయునుగాని వారికవసరము లేదనియా మీ యభిప్రాయము. ఇది స్వార్థపరత్వము గాక మఱియేమి. శాస్త్రాగమములెల్ల చెప్పనట్టి నిర్వ్యాజనిర్మలత్వ ప్రసిద్ధిని ప్రకటించుచున్నదే మీగదా!

శుద్ధకర్మయందు మాకదే "నాటిప్రేక్షకులు" పరాధీనులైన "క్రో…కలసు దేహోద్ధారణమును…" కెట్లో స్వయముగా ననుభవించియుందురు. నాటిప్రేక్షకులంతోలు యమేసుల స్వార్థపరత్వమును లోకమునకు వెల్లడిచేసి. వారి కఠిన హృదయముల ద్రవింపజేయ నిర్వ్యాజని భ్రాంతించుటకు హెచ్చరించుటమేలు కార్యముగా నెంచిరి. దేవాళ్లంబుల బ్రతిషేధించు కౌర్యంబులుండెనేని వాని సంస్కరించుటకొఱకు గోపగుణము పెచ్చిపెట్టుకొన్నను గళంక మొందదు. జనానర్థావహమగు నిస్వార్థపరత్వముకన్న సమయానుకూల సత్యోపమము సర్వత్ర సమాహితమే.

"పలుచోట్ల దేవాలయముల బ్రవేశించు సౌకర్యములు గలుగజేయుచున్నారని" యగ్గలించుచు "నాటిప్రేక్షకు" లెఱుకపఱచిరి. తోటనున్న తూ మెడుకన్న చేటనున్న నెరుగయమట. పలుచోట్లహరిజనులను మందిరమున బ్రవేశపెట్టనేమి! మెదకులో నట్లుజరగెనా? "నాటిప్రేక్షకులన్నట్లు స్వరాజ్య …ంక్షుల నరికట్టుటకు మతవిభేదములకు సాధ్యము కాగనుకొండి మతివర్ణభేదములకు మాత్రమసాధ్యమా? ఇట్టి పరిస్థితులలో భిన్నాశయాలీఢ శేషజ్ఞానులమైన మనము సమభావముగన్ని భారతాంబనుద్ధరింప బద్ధశక్తులముకాగలమాయని సంశయించుచున్నాను. ఇటీవల నీసమస్యపై మహాత్మునికిని మాళవ్యాప్రముఖులగు నాయకులకును దీర్ఘ కొలస్పర్థ నడువలెదా? … లేదా. ఇంతటిమహాత్ములనే నిజమంత్ర విద్యాయోగమున వశీకృతులజేసి కొన్నిసీమలదయ్యమునకు వన మెంతటివారము. వారిప్రయత్నములు న్యాయ్యపట్టపగటి సిరివలెనొసగ్చలేదా? ఇట్టి ప్రయత్నములు కత్తిమీదిసాములని యెంచి వర్ణభూతమును శపించి విముఖులైనవారు లేరా!

క్రైస్తవులనే మాలలు మాదిగలను భేదములున్నవని నాటిప్రేక్షకులు ప్రకటించిరి. సపంక్తి భోజనాముల నంగీకరించని వారర్వాచీన విద్యావంతులగు క్రైస్తవులలో లేరు. ఉన్నవారు ప్రాచీనాచారవ్యామోహులై "నాటిప్రేక్ష" కులంబోలె మతనిష్ఠులై నిల్లునమలుచున్న యనద్యతనవృద్ధులు. వారునిప్పుడు స్వాస్థచిత్తులగుచున్నారు.

"కులాచారములచే నడగించువాడు దేవునెడ ద్రోహ చింతనము చేయువాడ"నిమా యుద్దేశముకాని "నాటిప్రేక్షకులు" ప్రబోధించుకొన్నట్లుగాదు. కనుకనిప్పుడైనను నేనభిహారమునకు బూనితివనియెంచక, వాదప్రతివాదములకు జోటియ్యక, నాయందుభ్రాతృవాత్సల్యముంచి సర్వవర్ణులయెడ సమభావముంచి, యీ క్యాకరనిజేయుటకడ్డు ఒండలుగనున్న వర్ణవైషమ్యముల పెకలించివైచి కర్తవ్యములు శాస్త్రములచే నిరోధింపబడినవనియెంచక దేశమును బ్రత్యభిజ్ఞానమునకు నడిపించి యుద్ధరించుటకు బ్రయత్నముజేయుదురని ప్రార్థన. ఈ కారణములంబట్టినాడు మేము హరికథవినుటకై వచ్చితిమిగాని విగ్రహారాధనజేయుటకు గాదనియు, "హరిజనులను" టలో విగ్రహపూజజేయు మాలమాదిగ లేగాని మేమన్వయించుకొనలేదనియు, సాంఘికవిషయమున జర్చించితిననియు దెలిసికొనండి. ప్రపంచములో వర్ణవైషమ్యము లేని దేవతారాధనమేదిగలదో చూపండి. లేదా యాలోచించండి.

ఇట్లు

మో॥ విద్యానందము

సర్కారువారి టీకామందే శ్రేష్ఠము

ప్లేగుకమిషనరుగారి ప్రకటన

కొందరు ప్లేగుడాక్టర్లు ప్లేగురాకుండ టీకాలువేయుటలో ప్రభుత్వమువారు ఉపయోగించు మందుకంటె భిన్నమైనవాట నుపయోగించుచు అది ప్రభుత్వమువారి మందుకంటె తక్కువబాధ కలిగించునదియు అయినను ప్రభుత్వమువారిమందుతో సమముగ పనిచేయునదియు ప్లేగు కమిషనరుగారి దృష్టికివచ్చెను. అందుపై ప్రకటనశాఖనుండి …రు ౧౯౩౫ నాడు జారీచేయబడిన నం … కమ్యూనికె ద్వారా తెలుపబడుట యేమనగా ప్రభుత్వమువారిమందుతో సమానముగా పనిచేయుమందు యేదియు లేదనియే ప్లేగుకమిషనరుగారి అభిప్రాయము. ఈ దేశమందు నిరూపింపబడ్డ …ము వారియొక్కయు బ్రిటిషు ప్రభుత్వము వారియొక్కయు ఆమోదము పొందినది, ఈ మందుచే టీకాపొందినవారు ప్లేగున్నచోట తిరిగినను అతనికి భయములేదని చెప్పవచ్చును. ఈ టీకామందు బాధ తక్కువనిచ్చుచున్నదనుట చేతనే అదియెంత హీనముగా పనిచేయునో తెలియగుచున్నది. ప్రభుత్వమువారిమందు బాగుగా పనిచేయుటయేగాక యిప్పుడు అదియు యొక్కువబాధ గలుగజేయుటలేదు. కాబట్టి ప్రభుత్వమువారి వాక్సైను (టీకామందు) యెక్కువగ ఉపయోగించ … అంతకంటె హీనఫలమిచ్చుమందు … యోగించబడనట్లు చేయుటకు … ఆప్తవైద్యులు ప్లేగుశాఖవారికి తోడ్పడగలరని ఆశించబడనది.

మున్నటి కవిసమ్మేళనము

ఆది సోమవారములలో [illegible] నుండి ౯ వరకు రెండుదినములు కృష్ణదేవరాయల ఆంధ్రభాషానిలయములో జరిగిన విషయములలో కొన్నిసూచనలు జేయదలచినాము.

౧. సభ్యుల యుత్సాహము, సంఖ్యయు ఈపద్ధతి అందరి యామోదము పొందినదన్నమాట, అయితే అందరిమనస్సులలోనుండునవి కొన్నివిషయముల తెలుపవలెను.

౨. ఈపద్ధతి ప్రతిసంవత్సరము "మేలా" వలె రెండుదినాలు ఏర్పాటుచేయవలెను.

౩. ఆసమయమున చదువవలసినవి ముద్రితములైనవిగానుండకూడదు. అముద్రితముగానే యుండవలెను.

౪. పద్యములు, వచనములు ఉండవలసినవే కాని కర్తలుమాత్రము తమ దీర్ఘమైనఉపోద్ఘాతములచే శ్రోతల వేధింపకూడదు.

౫. పద్యములు వచనములు ౧౦ నిమిషములలో ప్రతికవికి ప్రతివ్యాసకర్తకును నిర్ణయింపవలెను.

౬. ఇట్లు చదువదగినవన్నియు "మేలా"కుపూర్వము వారముదినాలకు ముందుగా కార్యదర్శికి పంపవలెను.

౭. కార్యదర్శిగారు పసందు జేసినవి చదువవలెను.

౮. అట్లు చదివినవన్నియు గ్రంథాలయకార్యదర్శికియ్యవలెను.

౯. ఆపద్యములలో వ్యాసములలో గ్రంథాలయ కార్యనిర్వాహకవర్గమువారు మంచివని తలచినవి "కృష్ణదేవరాయస్మృతిసంచిక" గా ప్రకటింపవలెను.

౧౦. ప్రకటితమయిన యీగ్రంథము సభ్యులకు సగము వెలకు ఇయ్యవలెను.

౧౧. ముద్రణకగు ఖర్చులను గ్రంథాలయమునుండియైనను లేక అధ్యక్షులవలనైనను ఉపాధ్యక్ష వ్యయమువలనైనను రాబట్టుకొని ముద్రింపవలెను.

ఇట్లు
సు. ప్రతాపరెడ్డి.

ఓటర్ల సంఖ్యనుబట్టి ప్రతినిధులసంఖ్య ఉండవలెను

హైద్రాబాదు కార్పొరేషను కమిషనరుకు విజ్ఞప్తి

హైద్రాబాదు పౌరుల మునిసిపలు సంఘముయొక్క వ్యవస్థాపక ఉపసంఘము మొట్టమొదటిసారి ౧౮ నవంబరునాడు పాయింగాల ము వి. వి. జోషీగారింట సమావేశమైనట్లు హైద్రాబాద్ బులెటిన్‌పత్రిక వ్రాయుచున్నది. ఏవార్డులో యెంతమంది వోటర్లుగలరో దానికి తగినట్లుగాక ప్రతి హల్కాకును ఒక్క ప్రతినిధినే యేర్పాటుచేయుట న్యాయముగ నుండలేదనియు, ప్రతినిధుల స్థానములను యిప్పటికంటె న్యాయముగ వోటర్ల సంఖ్యనుబట్టి పంచవలసినదనియు మునిసిపల్ కమిషనరుగారికి విన్నవించుటకు తీర్మానించబడెను. తీర్మానము యొక్క అర్థమును వివరించుచు ఒక పత్రమును తయారుచేయుటకు ఒక ఉపసంఘము ఏర్పరుపబడెను. ఈ సందర్భములో, ఉదాహరణార్థము, శే హల్కాలో సుమారు ౪౦౦౦ మంది వోటర్లును, అన్నిటికంటె చిన్నహల్కాలో ౨౦౦ మంది మాత్రమే వోటర్లును నున్నను, ఈ రెంటికనిగూడ ఒక్కొక్కడే ప్రతినిధియని గమనింతురు గాక!

జూబిలీ!

ప్రదర్శనములు—
వారము శెలవు!

ప్రభువుగారి ఫర్మానుప్రకారము జూబిలీ వారము, ౨౨ ఫర్వర్దీనుండి ౨౭ ఫర్వర్దీవరకు నియమింపబడినదిగదా! ఆట్టి సంతోష సమయమున అద్భుతప్రదర్శనములు, వేడుకలు జరుగును, అప్పుడు సర్ మహారాజా బహదరుగారి ఆజ్ఞప్రకారము జూబిలీవారము అనగా [౨౨ నుండి ౨౭ ఫర్వర్ది హైద్రాబాద రాజ్యమంతయు శెలవుఇచ్చుటకు మంజూరిచేయబడినది.

రైల్వే బస్సులపై పన్ను

హైద్రాబాదు పురపాలక సంఘసమావేశము ఉపాసిగారి అధ్యక్షతన జరిగెను. అందు, [illegible], ఉద్యోగులజీతముల హెచ్చింపు ఆమోదింపబడినతర్వాత పురపాలక సంఘపు హద్దులలో నడుచుచున్న రైల్వే బస్సుల పన్నుల విషయము చర్చింపబడెను.

"బస్సులసంఖ్య ౨౨ ఉన్నను ౧౭ మాత్రమే నడుచుచున్నవనియు మిగిలిన ౫ బస్సులు చెడిపోవునపుడు ఉపయోగించుటకుగాను ఉంచబడినవి గాన నడచుచున్నవానిపై మాత్రమే పన్ను విధింపవలయునని" రైల్వే అధికారులు కోరిరి. అంత పురపాలకసంఘ స్థాయి సంఘమువారు ఇట్టి సమయములందు తిసికొను పన్నును బొంబాయి ప్రభుత్వమువారిని తెలుపగోర, ఎప్పటికివచ్చినను నడవకున్నను పన్ను విధించుదుమని వారు తెలిపిరి. ఇక్కడకూడా అదేచర్య పుచ్చుకొనవలయునని అందరును ఒప్పుకొనిరి.

తర్వాత డాక్టరు గోరిత్కరుగారి "పురపాలక సంఘ పునర్నిర్మాణ" ప్రతిపాదన చర్చింపబడి "ఇది ముద్రించి, కమిషనరు అభిప్రాయముతోసహా సభ్యులందరకడకు పంపవలయు"నని తీర్మానింపబడెను.

ఆపై గుండేరావు, అమీరుల్లా సిద్దికి, మొహరలీసిద్దికిగారలు తమతమ నాకలలో విద్యుచ్ఛక్తి దీపములు పెట్టవలయునను ప్రతిపాదనలు రెండుమాసములకై ఆపివేయబడెను.

తుదకు కృష్ణస్వామిముదిరాజుగారు బాగుగా పనిచేసిన, ఉద్యోగులకు పతకము లివ్వవలయునను ప్రతిపాదనపై అజ్మల్ అలీ, ఇసాముద్దీన్ బాహుస్నాయకుగారలు, ఆక్షేపించుచు తమధర్మమును నెరవేర్చినందులకు బహూకరణ పతకములిచ్చుటనవసరములని చెప్పగా ప్రతిపాదకులు తమప్రతిపాదన నుపసంహరించిరి.

హైద్రాబాదు బులెటిన్

జూబిలీకై దానం

మిస్టర్, మ. ఇబ్రాహిం, సైన్యపుగుత్తేదారు, ప్రభువుగారిజూబిలీకై ౨౦౦౦రూ. దానము జేసిరి.

సుంకపు శాసన నియమములకూర్పు

నాయబ్ నజామతు స్థల నియామకము

ప్రభువుగారి ఫర్మాను అనుసారం సుంకపుశాఖా మంత్రిగారి ఆజ్ఞప్రకారము సుంకపు శాసనను మార్పు-నియమములకూర్పుకై ఒక నాయబు నజామతు స్థలము [౯౦౦-౧౨౦౦] ఒక సంవత్సరము కొరకుమాత్రమే మంజూరి చేయబడినది. ఈ పనికై గులాం ముస్తఫాఖాన్ మున్సరిం నాయబు నాజంగారు నియమింపబడినందున ౧౫ పై ౧౩౪౫ ఫ. నుండి ఒక సంవత్సరముకొరకు వీరి ఉద్యోగకాల పరిమితి హెచ్చింపబడెను. ఈ సందర్భమున కాళీయైన నాయబు నజామతు స్థలముపై వీనియారు మహమ్మదు, అబీజా అబ్బాస్ సా|| యుచ్. ఎస్. గారు నియమింపబడిరి.

హైద్రాబాదు తాజీరాత్ శాసనసవరణకు ప్రభువుగారి అంగీకారము

హైద్రాబాదు శాసననిర్మాణసభలు గావించిన హైద్రాబాదు తాజీరాత్ శాసన [illegible] దఫాల మార్పు ప్రభువుగారి అంగీకారముతో మంజూరి చేయబడినదని బులెటిను వ్రాయుచున్నది.

సాలారుజంగుస్టేటు కార్యదర్శి

ఖాన్ ఖానాన్ స్టేటు కార్యదర్శియగు మీరు అస్కరలీగారు, నవాబు సాలారుజంగు బహాదరుగారిస్టేటు కార్యదర్శిగా నియమింపబడిరి. [illegible] హామద్ రోజా పదవి స్వీకరింతురు.

సుద్ద నేలలో ప్రత్తి నల్లరేగడలోవలె పండుట

నీరు పారింపబడు ఇండ్లలో మంచి తోటల పెంపకం

ఇప్పుడు వాడుకలో నుండు అనుదాలకంటె మంచి ఫలితము నిచ్చు జాతి

వ్యవసాయ శాఖవారి పరిశోధనలు

(ప్రభుత్వ ప్రకటన శాఖనుండి)

వరంగల్లు జిల్లా

వ్యవసాయ శాఖాధ్యక్షులు ౧౯౩౫ సెప్టెంబరు నెలలో వరంగల్లు జిల్లాలో సంచారము చేసినప్పుడు క్రొత్తగా వరంగల్లులో నిర్మించిన ప్రధాన క్షేత్రము (Main Experimental Farm)ను పరిశీలించిరి. మొత్తముమీద అక్కడి పైరులు మంచిగానే యుండెను. ఈ క్షేత్రమునకు అవసరమైన గృహముల నిర్మాణమును త్వరలో నిర్మాణశాఖవారు ప్రారంభింతురని అనుకొనబడుచున్నది. ఈ క్షేత్రమందు తోటలో ఫల వృక్షములను ఉత్పత్తిచేసి కావలసినవారికి అమ్మను ద్దేశ్యముతో [illegible] అప్పుడే తోటల యజమానులకు ఫల [illegible]ములను సప్లైచేయుటకు ప్రారంభించినది.

తర్వాత వ్యవసాయాధికారిగారు ఖమ్మంమెట్టునకుపోయిరి. అక్కడ [illegible] ఒక తోట యజమాని వ్యవసాయశాఖనుండి విత్తనములను తెప్పించి వాటి కూరయగాయల తోటలను పెంచుచుండెను. అతడు వ్యవసాయాధికారి యొక్క సలహా కోరెను. వైరాలో యింకొక తోట ప్రారంభించబడుచున్నది. అది వ్యవసాయశాఖలోని తోటపనులశాఖను సంబంధించిన అధికారుల సలహా ప్రకారము వేయబడుచున్నది.

బొద్దులబండలోను, వైరాలోను వ్యవసాయకుల చేతనే నిర్మించబడి ప్రభుత్వసహాయము పొందుచున్న క్షేత్రములు కూడ పరిశీలించబడినవి. [illegible] అప్పుడప్పుడే పని ప్రారంభించినది. రెండవది యజమాని [illegible] లేకుండుట పూర్వముండిన మంచిస్థితిలో లేకుండెను.

తర్వాత వ్యవసాయ శాఖాధికారి అక్కడక్కడ గ్రామములలో వ్యవసాయకుల భూములందు ప్రభుత్వమువారిచే మంచి వ్యవసాయపద్ధతులబోధించుటకై [illegible] క్షేత్రభాగములను చూచిరి. ఈ భూములలో వ్యవసాయశాఖవారు మేలురకపు చెఱకుజాతి, వరి, [illegible] అను వాటిని "నిపిఫాస్" అనుదానిని [illegible] వేసి అవి [illegible] ఫలితము [illegible] చూపించుచున్నారు. ఆముదాల ప్రదర్శనము [illegible] కొందరు రైతులు [illegible] ౧౦౦౦ వరిని వేయుచున్నారు. ఇప్పుడు అది వేయబడు భూవిస్తీర్ణము [illegible] హెచ్చుచున్నది.

ఇదేవిధముగ [illegible] "స్పానిష్ పరా[illegible]" సజ్జలో "కొమ్ము జాతి" యు అక్కడి కృషీవలులచే ప్రేమించబడుచున్నవి. [illegible] క్రింద [illegible] "[illegible]" చెఱకును ఎక్కువగా పండించుటలో భూమ్యాదాయశాఖవారు వ్యవసాయశాఖవారికి తోడ్పడినారు. ఇ[illegible] పైరుయొక్క ఫలితములో అ[illegible] రాబోవు ఋతువులో యిప్పటికంటె ఎక్కువవిస్తీర్ణములో యిదే పంటవేయబడునని [illegible]చుచున్నారు.

* * *

వ్యవసాయ శాఖాధికారిగారు [illegible] జిల్లాలలో ౧౯౩౫వ సంవత్సరము మొదటివారములో సంచారముచేసి పట[illegible]లో గ్రా[illegible] సంగారెడ్డిలో పరిశోధన [illegible] రెండవదానిలో యిసుక [illegible]లో [illegible] పండుకొ[illegible]

[illegible]క్షించు[illegible] నాలుగేండ్లవది. ఇప్పటిదిసారవంతం. ఈయేడు వర్షము తక్కువపడినను పైరు [illegible] నల్లరేగడలో సాధారణముగా [illegible] సమానముగా నున్నది. సంగారెడ్డితోటలో నీటవాడుకల సౌకర్యములేని కొన్ని పూల తోటలను వేయుట విలువ [illegible] విషయమై పరిశోధన చేయబడుచున్నది. ముఖ్యముగా యిండ్ల ఆవరణలలో అలంకారముకొరకై చెట్లను పెంచువిషయమై యీ పరిశోధన చేయబడుచున్నవి. త్వరలో వ్యవసాయశాఖవారు మెట్టప్రాంతములవారికి ఈ పైవిషయములో సలహాలీయగలుగుదురని ఆశించవచ్చును. మెదకుజిల్లాలోని రాంపూరులో వండుగల ప్రాంతమున వ్యవసాయశాఖవారి పరిశోధనభాగములను [illegible] గారు పరిశీలించిరి. అక్కడవరి బాగుగాపెరిగినది. దనియాలు బాగున్నవి. యీ ఖరీఫుఋతువులో ఆయాగ్రామములందు వ్యవసాయకుల పొలములలో ౩౦౬ భాగములలో వ్యవసాయశాఖవారు మేలుజాతి చెఱకును, వేరుసెనగను వరి, సజ్జను, ఆముదాలను, [illegible] ఫలితములను చూపించుచున్నారు. ఇక్కడ "నిసిఫాస్ ఫర్టిలైజర్" ఫలితను గూడ చూపబడుచున్నది. సంగారెడ్డిలో పరిశోధనలు చేసి[illegible] తర్వాత, [illegible] ప్రత్తి మొట్టమొదటిసారియిప్పుడు రైతుల పొలములలో వేసి చూపబడినవి, చాలాపొలములలో పైరుస్థితి మంచిగానున్నది. ఇదేఋతువులో మేలుజాతి ఆముదాలుకూడ యిక్కడ చూపించబడినవి. ఈపైరు సాధారణ [illegible] కర్రలవేయు అముదాలపైరుకంటె యెక్కువ ఫలితమునీయగలదని కనబడుచున్నది. ఇప్పుడు యీజాతి ఆముదపువిత్తనమును వృద్ధిజేసి యీసంస్థానమునందన్నిచోట్ల దీనిని వ్యాపింపజేయుటకు పెట్టియున్నారు.

— —

స్త్రీ బావిలోపడి చచ్చుట

(వి లేఖరి)

రామారెడ్డిపేట ౧౫-౨-౧౯౩౫.

తాలూకా కామారెడ్డిలో చేరిన రామారెడ్డి పేటయందు తేది ౧౫-౨-౩౫ పగలు ఆదివారము రోజున పగలు ౩ ఘంటలకు ఒక ముసలమ్మ స్త్రీ, భర్త బతుకమ్మకు పోలుగాలు వద్దకి పోయినప్పుడు తన చిన్నపిల్లవానిని ఇంటిలో పండపెట్టి, తాను నార్తమునకు పోయి గ్రామమునకు సమీపమునందున్న పెద్దబావి గోడపై తన చెంబుపెట్టి అందులోపడి చనిపోయెను. నేరపరిశోధకశాఖవారికి రిపోర్టు చేయగా కొత్వాలీయున్న రజంసాహెబుగారు విచారణగురించి ఈరోజే వచ్చియున్నారు.

మద్యము మానవలెను

స్త్రీపురుషులకు విద్య అవసరము

శ్రీమతి సుశీలా దేవిగారి ఉపన్యాసము

(విలేఖరి)

యూసానిపేట ౧౭-౨-౧౯౩౫.

యూసానిపేట పరగణాలూకాలో చేరినది. గతబుధవారమునకు పాయంకాలము ౬ గ ౹౹ నుంచి ౭-౧ గంటలవరకు మూర్కుండేయచరిత్ర హరికథ చెప్పబడెను. ౭-౧ గంటలనుంచి ౮-౧ గంటలవరకు శ్రీమతి కే. సుశీలాదేవి (బొమ్మపల్లి) గారి ఉపన్యాసమును, వారి పతిమువారి ముగ్గురిచే నడుపబడెను. అందు మొదట పల్లెటూళ్లలో స్త్రీపురుషులకు విద్యాభివృద్ధి లేనందుకులన వారి సంసారము లనేకములు కుదిరించుటకు యున్నవనియు, విద్యలవలన సుఖము కలుగునని ప్రబోధించబడెను. తిరిగి త సుప్రసన్నులచే అధికముగా ప్రస్తావించ వేగాక ఆరోగ్యమునకుకూడ కలుగుచున్నదనియు, అందుచే ఆగి కడపకరలేనియు చెప్పబడెను, అటుతర్వాత భిక్షకులవలన కలుగుచున్న బాధ పేరొకొనబడెను. నిజముగా అంగవికలులు అనాథలు యెచ్చటనుండుగాని సోమరులుగా తిరుగుచూ భిక్షమెత్తుటచే చాల సుఖముగా జీవించుచున్నారనియు. వారికి బిచ్చము వేయుట మానినవారిని శ్రమపడిసంపాదించుకొనుటకు ప్రోత్సహించవలెననియు చెప్పబడెను. తర్వాత ఆస్తేమమును గూర్చియు, ధర్మాధర్మములను గూర్చియు ఉపన్యసించబడెను.



గ్రామ సమాచారములు

క్రొత్తగా నిర్ణయింపబడిన శిస్తు అమలులో ఆలస్యము

అన్నారము (తాలూకా కామారెడ్డి) మున్నగు గ్రామకర్షకుల దుస్థితి జాగీరు గ్రామప్రజల మొఱ

అన్నారము, ఎల్లంపేట, సోమారంపేట (తాలూకా కామారెడ్డి) మరియు శివమ్మపురము తాలూకా శివశిల్ల మొత్తము నాలుగుగ్రామములు నవాబు భాఘత్ బేఖాన్ జాగీరుగ్రామములు. ఈనాలుగుగ్రామముల కర్షకులు భూమిపన్నులు భరించలేక మొఱపెట్టుకొనగా సేటికి ౧౫ సంవత్సరములక్రిందట ప్రభుత్వమువారి "బందోబస్తు" శాఖవారిచే నూతనముగా భూమిని కొలిపించి పన్నులను నిర్ణయించి నూతనముగా నిర్ణయింపబడిన పన్నులు పూర్వపు పన్నులకన్న చాల తక్కువవుండుటవల్ల కొన్నాళ్లు గత వత్సరమువరకుకూడ బందోబస్తుకు సంబంధించిన కాగితములు ఇవ్వలేదని, ఈ శైఖరి నిచూచి కర్షకులెల్లను తమ కష్టనష్టములను వెలిబుచ్చుచు భూమ్యాదాయశాఖ కార్యదర్శిగారికి దరఖాస్తు పెట్టుకొనిరి. అటుపిమ్మట ఈ సంవత్సరము దయామయులగు ప్రభుత్వమువారు "కనూల్ బాకీ" మరియు "సేత్వార్" దయచేసిరి. కాని "నఖుషా" దయచేయనందున ఈ సంవత్సరమునూ పూర్వపురీతిగానే హెచ్చుపన్నులను తీసుకొనుటకై గ్రామాధికారులు లెక్కలను సిద్ధపరచిరి. పూర్వపుపన్ను ప్రస్తుతము నిర్ణయించబడిన పన్నుకన్న రెట్టింపువుండుటవల్ల ప్రస్తుత ఆర్థిక పరిస్థితులతోడను ఫలితములు శూన్యమై కర్షకులెల్లరను దుఃఖసాగరములో ముంచివైచినది.

పై నాలుగు గ్రామములలో పూర్వపు పన్నులకన్న హెచ్చుపన్ను నిర్ణయింపబడిన యెల్లంపేట అను గ్రామమునఖుషా రావడము చూసి తోడినవు తదితర గ్రామముల నఖుషాలు రాకపోవడము మిక్కిలి విచారణీయము. ప్రస్తుతకల గ్రామములు ప్రభుత్వమువారి నిగరానిలోనున్నవి. దయామయులగు ప్రభుత్వమువారు ఈ సంవత్సరము బందోబస్తు నిర్ణయము ప్రకారము పన్నులు వసూలుచేయించెదరని ఇచ్చటి కర్షకులెల్లరు ఆశించుచు ప్రభుత్వమువారికి విన్నవించుకొనుచున్నారు.

ఇట్లు
శివమ్మపురము, అన్నారము గ్రామకర్షకులు

శ్రీఅళ్వారాయాంధ్ర భాషానిలయము

(కరెస్పాండెంటు)

పాల్వంచ 11-2-35

శ్రీ పాల్వంచపురమునందు నవయువకులను కలిసి ౫౦ పుస్తకములతో పై గ్రంథాలయము స్థాపించిరి. ఈ గ్రంథాలయమునకు ఈమధ్య శ్రీవారి సాహేబులు భూపాల్వాని గారు ఆనాదరము ౭౦ గజముల నివేశనమును ధారాదత్తము గా అనుగ్రహించిరి. వీరిని యావజ్జీవసభ్యులుగా గుర్తించిరి. ఈమొత్తమునకు పాత్రులు తెప్పించుచున్నారు గా వ్రాయుచున్నది. ప్రస్తుతము ౧౬౦ పుస్తకములు, ౪ మాసపత్రికలు; ౪ వారపత్రికలు గలవు. ఈవిధ గ్రంథాలయమును పత్రికాధిపతులు కవి పుంగవులు, వర్తకులు భూస్వాములు కొంత చేయూత నొసగుదురని యాశించుచున్నాము. ఈ ప్రాంతములలో విద్యాశూన్యము. ఇట్టి ప్రదేశములందు కొంత విద్యాసేవ చేయవలెననే యభిమానముతో ఈ భాషానిలయము స్థాపించబడెను. కేర సేనా పరాయణులకు తొమ్మిదవ శక్తి పంచపలేకుండా — ధనసహాయము మొనర్చి పుస్తకముల సం


జిల్లాల పురపాలక సంఘోద్యోగుల మొఱ

జిల్లాలలోని పురపాలక సంఘోద్యోగులు తమ ఆర్థికకొరత పరిస్థితుల సవరణకొరకు, ఆంధ్ర ప్రస్తుత నియమాను సారము ౧౫౦ కన్న ముందటి ఉద్యోగులు తమ కొరవేతనము నకు నష్టములేదని, ఆది పొందుటకు సెంట్రల్ బ్యాంకిలో నిల్వయుండినయు నిర్ణయించ యున్నగా నోటీసుకు యున్నదనియు, ఇందు సంబంధమైన కంట్రోలు బ్యాంకిలో ప్రశ్నించ కము తీసివేసి పోవజమునంతటి ఉపకారవేతనము దొరకునటుల చేయుమనియు ప్రార్థించబడెను.

ఖ్య హెచ్చించి) యుద్యోగములవృత్తికి కోరుచున్నారు. ౧౫-౧౦ మంది స్థాపకులు, సభ్యులు దయచేసి వంచాయతులుగ చేరియున్నందులకు చాల యభిమానము జూపుచున్నారు.

దయగలిగి పుస్తకములు పంపువారు యీ దిగువ చిరునామాకు పంపగలరు.

శ్రీ అళ్వారాయాంధ్ర భాషానిలయము
పాల్వంచసంస్థానము
(కార్యదర్శి)
(పోస్టు పాల్వంచ వయా డోర్నకల్ నైజాం)



హన్మకొండ ఆంధ్ర విద్యార్థులలో మాతృభాషాభిమానము

తెలుగు సంచికల ప్రకటనము, తెలుగు నాటకములు

[స్వీయ విలేఖరి]

హన్మకొండ

కాలమానము.

ఆకసము చల్లగా నుండుట విశేషము. ప్రాతః కాలము కొంత శీతలముగ నుండును. పైరులు కోతకువచ్చియున్నవి.

ఇక్కడ వరంగల్లు కళాశాల కాలేజిడే ప్రశంసనీయముగా జరిగినది. ఆటపోటీలు, ప్రత్యేక యుపన్యాసములు, డ్రామాలు సభ్యుల నాకర్షించియుండెను. ఆటపోటీలలో, మరియు ప్రత్యేక విషయముల ననుసరించి విద్యార్థులకు బహుమానములొసంగబడెను.

ఉపన్యాసములు.

పలువురువిద్యార్థులు, ఉర్దూ, తెనుగు, ఇంగ్లీషులలో, అస్పృశ్యతానివారణావశ్యకతఆనుకీ ర్తకపై అతివిపులముగ యుపన్యసించి విషయమును జర్చించిరి. తదనంతరము హిందూదేశములో ఐకమత్యము, దానిఆవసరమునుగూర్చి మరియొకవిద్యార్థి యుపన్యసించి యుండెను. కొన్ని చారిత్రికోపన్యాసములుకూడ జరిగినవి.

ఓరుగల్లు ప్రాచీన చిహ్నములపై కొంత యుపన్యసింపబడెను. ఓరుగల్లు ప్రాచీనస్థలములు, ప్రసిద్ధ దేవాలయాదులను పరిశీలింపగాను, దీనిని దేర్కొన్నాను, అనంతరము కాకతీయ వంశజులు దీనిని రాజధానిగా జేసికొనిరి, మార్కోపోలో వ్రాసిన దేవదిరిలో నియోగదారుడని, ప్రతాపరుద్రుని సామ్రాజ్యమాహాత్మ్యమును వర్ణించెనని, శిల్పము, నిర్మాణపరిస్థితులు, ఆంధ్రులచరిత్రములను వెలడించుటకై, కాకతీయ ప్రతాపరుద్రుని గూర్చి కొంతసేపు మాటలాడుచు యుపన్యాసమును ముగించెను. ఎల్లోర, అజంతా గుహలపై యుపన్యాస మీయబడెను. ఈయుపన్యాసములందు, హిందూశిల్పమునందలి వైశిష్ట్యము, ఆ దేవాలయముల శిల్పమును బోధించుటకు ఆ యుత్సాహము, బౌద్ధజైనుల శిల్పము, నూతనశిల్పవృద్ధియందు గొప్ప శ్రద్ధ జూపబడెను.

డ్రామాలు.

ఉర్దూభాషయందు వ్రాయబడిన అంజామ్ అను నాటకము ప్రదర్శింపబడెను.

చంద్రరేఖయను సాంఘిక నాటకము (నూతనముగ వ్రాయబడినది) విద్యార్థులు ప్రదర్శించిరి. మనోహరుని ఉన్నతవిద్యకై సీమకు బంపుటయు, అతడు మరణించెనని అసత్యవార్త ప్రకటింపబడుటయు, మనోహరుని అత్తమామలు, మనోహరుని భార్యయగు చంద్రరేఖను కర్మాంతరములు జరుపనిర్బంధపెట్టుటయు, చంద్రరేఖ తిరస్కరించి తులసీదాసు ఆశ్రమమును జేరుటయు, కష్టసుఖములగు ప్రకాశరావు, కమల, [చంద్రరేఖ తల్లిదండ్రులు] తోగ్రగస్తులై సమస్యాపూరితములగు తులసీదాసాశ్రమమును జేరుటయు, మనోహరుడు సైతము సీమనుండి మరలివచ్చి ఆశ్రమమున కరుదెంచుటయు, తొల్లిటివలె వారలకానందము కలిగించుట ఇందలి కథాంశములు, తులసీదాసు మహనీయుడు అస్పృశ్యతోద్ధారకుడగుట, నటులెల్లరకు అస్పృశ్యతానివారణము ప్రబోధము గావించుటయు నిందలి కథాంశములు. గ్రంథకర్తలు శేషాద్రిరమణ

గ్రామ సమాచారములు

౯ వ పేజీ తరువాయి

వరంగల్లు బాబాటోర్నమెంటు.

వరంగల్లు బాబాటోర్నమెంటు నూబాలోని పలువురు విద్యార్థులు, యుపాధ్యాయుల వచ్చియున్నారు. ప్రతిదినము ఆటపోటీలు ఆకర్షణీయముగ జరుగుచున్నవి. ఉపన్యాసములు సైతము పేర్కొనదగినవి ౨౪ తేది మంగళవారము నాడు సంగీతసభ [కాంపిటీషన్సు] జరిగెను. మహారాష్ట్రసంగీతము, ఖవ్వాలి, గీతకళ కర్ణాటకసంగీతము ప్రత్యేక వ్యక్తిత్వమును వెలిబుచ్చెను. కాని కాంపిటీషన్‌లో ఆంధ్ర గాయకులు సున్న.

నీటిగోట్టములు.

నీటిసౌకర్యార్థమై నీటిగోటములు రానున్నవని, వ్యవస్థఆరంభింపబడినదని వినవచ్చుచున్నది. కాని యింతవరకేవ్యవస్థ హన్మకొండలో గానబడుటలేదు.

వ్యాసలత.

ఓరుగల్లు కళాశాల విద్యార్థుల మాతృభాషాభిమానమును కనుగొనవలెను. వారు ఈసారి ప్రకటించిన వ్యాసలతఅను తెనుగుచిన్న సంపుటమే సాక్ష్యము. దీనిని పూర్తిగా వారు నిర్వర్తించినారే.

వ్యాయామ పోటీల (Sports) యేర్పాటు

చతురాంధ్ర మహాసభ ప్రకటన

ఈ సంవత్సరము బహామన్ మాసము యొక్క చివర వారములో జరుగు ఆంధ్రమహాసభప్పుడు యీక్రింది వ్యాయామములలో పోటీలు జరుపుటకు నిశ్చయింపబడినది. ఈ పోటీలలో మన తెలంగాణా ప్రాంతములోని ఆంధ్రులందరును (విద్యార్థులు–ఇతరులు)పాల్గొనవచ్చును. వీనిలో పాల్గొనదలచువారుబహామన్ నెల ౧౫ వ తేదీ (౧౯-౧౨-౩౫) వరకు మాకు చేరునట్లు దరఖాస్తులంపుకొనవలయును. పైతేదికి తర్వాతవచ్చిన దరఖాస్తు లంగీకరింపబడవు. చో సేమ యీ పోటీలకు కావలెను.

౧. ఒక మైలుపరుగు [రన్నింగు రేసు]
౨. అర మైలుపరుగు
౩. ఒకఫర్లాంగుపరుగు (౧౫ సంవత్సరముల లోపువారికి)
౪. దీర్ఘఝంప (లాంగ్ జంప్)
౫. ఉన్నతఝంప (హైజంప్)
౬. ... (పోల్ జంపు)
౭. ఫలందహకాత్రతం (షాట్‌పుట్ ... అనుసంధాలలో ... మహాపోటు)
౮. దండాలు
౯. కుస్తీ
౧౦. కత్తిత్రిప్పుట (సాము)
౧౧. గుండువిసరుట
౧౨. పెదవారికి పరుగుపందెము.

పైవిధముగా మొత్తము [౧౨] వ్యాయామములలో పోటీలుండును. ప్రతిదానియొక్క గెలుపులో రెండుతరగతులుండును. కుస్తీ, కత్తిత్రిప్పుట యనునవి తప్పలెక్కినవాని కన్నిటికి మొదటితరగతి బహుమానం ౫ రూ. విలువగల కప్పును రెండవతరగతి బహుమానము మూడు రూపాయిల విలువగల పతకమును నొసగబడును. కుస్తీ, కత్తిత్రిప్పుట యనువానికి మొదటితరగతి బహుమానము ౭ ఆరు రూపాయల విలువగలకప్పును రెండవతరగతి బహుమానము నాలుగు రూపాయల విలువగల పతకములును నొసగబడును. బహుమతులు మహాసభాధ్యక్షునిచే బంచబడును. ఆంధ్ర సోదరులు ఈ పోటీలలో పాల్గొని మన భావిదశను కొంతవంతముగా జేయుదురుగాక యని ప్రార్థించుచున్నాము. పోటీలలో పాల్గొనువారి మార్గవ్యయములు ఆహ్వానసంఘము వారు చెల్లింతురా? యని కొందరడుగుచున్నారు. మార్గవ్యయము ... ఆహ్వానసంఘము భరించదు.

ఆహ్వానసంఘ కార్యాలయము
సిరిసిల్ల
తేది.౧౯-౨-౪౫ఫ.

ఇటు
విధేయుడు
బి. ఎల్లారెడ్డి
సం. కార్యదర్శి

యోగపద్ధతి పరిశీలనకై ఫ్రెంచి ప్రభుత్వప్రతినిధిరాక

—

ఫ్రెంచిదేశప్రభుత్వమువారు హిందూదేశము లో యోగపద్ధతులను, వాటిచే రోగచికిత్స చేయుపద్ధతులను పరిశీలించుటకై అప్రభుత్వపు విద్యాశాఖమంత్రి పక్షమున డాక్టర్ బ్రాజీ అను నామె యిండియాకు పంపబడుచున్నది ఆమె ఫ్రాన్సుదేశపు ముఖ్యపట్టణమగు పారిస్ లోనుండు "పారిస్ హాస్పిటల్" అను పెద్ద ఆస్పత్రిలో వైద్యము నేర్పు ఆచార్యురాలు. స్నాయువులకు గుండెకును గల సంబంధమునుగూర్చిన విషయములన్నిటియందును ఆమెవాక్యములు ఆ దేశములో ప్రమాణములు, ఆవిషయమునుగూర్చి ఆమె అనేక గ్రంథములను వ్రాసియున్నది. ఆమె డిసెంబరు ౧౫ తారీఖులో యీదేశము చేరుకొని అనేక యోగుల పద్ధవిషయులను సంగ్రహింపనున్నది.

ఆమెకు ప్రభుత్వమువారు పెట్టినపని యిదియొకటియే గాదు డిసంబరునెలలో మదరాసుసమీపములో అడయారులో దివ్యజ్ఞానసమాజము [థియసాఫికల్ సొసైటీ] యొక్క ౬౦వ ఉత్సవము [డైమండ్ జూబిలీ] జరుగనున్నది అందు పాల్గొనుటకును ఆమెను ఫ్రెంచి ప్రభుత్వము నియోగించినది. ఈయుత్సవముకై అనేకదేశములనుండి ప్రతినిధులు బయలుదేరి వచ్చుచున్నారు, వారందరును ఆసమయమున ఉపన్యసింతురు. వీరందరి సౌకర్యార్థము అడయారు ఆవరణలో ప్రత్యేకపు కార్యాలయము యేర్పాటుచేయబడును. బీదలకు భోజనము, గానకాలక్షేపములు, దీపావళిఅలంకారము పటాకులు మున్నగునవి వేల్పుట కార్యక్రమములో నున్నవి. డిసంబరు ౨౬వ తేది ప్రారంభమగును ఈఉత్సవమునకు నాందీవాదికము నవంబరు ౧౭ నాడే జరిగినది. ౬౦ యేండ్లకిందట సరిగా అదేదినాడే న్యూయార్కులో మాడేం బ్లావట్స్కీ, కల్నల్ ఆల్కాట్ గార్లచే దివ్యజ్ఞాన సమాజము స్థాపితమైయుండెను. ఇప్పుడుదాని అధ్యక్షుడు డాక్టరు అరండేల్ గారు.

—

సీమలో మహారాజుగారి వంటకుండల బేరము

—

౭ వారములకు ౮౦౦౦ పౌనులఖర్చు

— —

ధారవాడ సంస్థానము కళయమారులోని ది ఆసంస్థానముయొక్క సంవత్సరాదాయము ౭౫౦౦౦ పౌనులు. సామ్రాజ్యపు ౧౫ తోపుల గౌరవముగలదు. సంస్థానవిస్తీర్ణము ౩౦౦౦ చదరపుమైళ్లు అమహారాజు రాణిని, యువరాజు చిన్నకొడుకులను యిద్దరు సోదరులను యింక ను పరివారమును వెంటబెట్టుకొని ఇంగ్లాండులో ౭వారములు గడుపుటకై పోయియుండెను, వారి పరివారములో వారి సెక్రెటరీ, కవిరాజ్కోర్ట దర్బారు డాక్టరు, యిద్దరునర్సులు, ఒకవంటపెద్ద, యిద్దరు సేవకులును ఉండిరి.

మహారాజుగారును, వారి సోదరులిరువురును లండనులోయే మానిని చూచి దుకాణముచేయుచుకొనిరి మొట్టమొదట పిల్లలకు ఆటవస్తువులను బేరముచేసి ౪౦౦ పౌనులకు కొనిరి, అందొకటి అన్నిటికంటె యెక్కువ ఖరీదుగలది విద్యుచ్ఛక్తితో నడుపబడు మోటారుకారు, తర్వాత ౭౫ పౌండ్లుపెట్టి ఒక "గ్రేహౌండు" జాతివేటకుక్కను మరి రెండింటి అదేజాతివాటిని ౫౦ పౌనులుపెట్టి యుక్కొనెను ఈకొమ్మిదింటికిని బోనులుకూడ అచటనే నిర్మించబడెను.

ఒకదుస్తులు, వాటసంబద్ధమైన వాటికనిగాను ౪౦౦ పౌనులు ఖర్చుచేయబడెను ౫౦ దుస్తులసెట్లులు కొనబడెను ఒకగంటసేపు బేగమాడి ౧౧౦౦ పౌనులపెట్టి ఒకకారుకొనిరి ఈసామానులన్నిటని ఒకసుప్రసిద్ధమైన లండను స్టోరు కపోయి యెన్నియో రోజులు తిరిగిమాచికొనిరి దుకాణదార్లే అడిగినవాని కంతయు చెప్ప లేక విసుగుజెందవలసివచ్చెను.

తర్వాత మహారాజుగారు కోడిగ్రుడ్లను పొదిగిపిల్లలను చేయుయంత్రము కొనిరి తర్వాత తమయింటి ఉపయోగమునకై ఒకటాకీకొనిరి తోటపనికై ఉపకరణములను కొనిరి. ఇవితీసికొని పోవుచుండగా మహారాణి వంటసామాను సంగతి హెచ్చరించెను. కుండలు, పెనములు, యింకను శరీరశ్రమ తగ్గించు యితర ఉపకరణములు కొనిరి తాను విడిసినహోటలులో తన కు మర్యాదచేసినవారికి, ౨౫౦ పౌనుల విలువ

కాశీపూరు రాజుకు వేలకొలదిధనమువదులుట

—

ప్రసిద్ధి నేశపురోహితుల శ్రీ బనారసము

—

రాజుగారిచ్చిన సాక్ష్యములో సంగతి రంచుట.

కాశీపూరు రాజుగారు తన జూనియర్ రాణికి తోడుగానుండుటకై క్లర్కుగాలేని ఒకింటి చుకొనిరి రాజుగారు రాణిగారితోకూడ యింగ్లాండుకు పోయియున్న సమయములో ప్రెస్లునకు రాణిగారి ... నన్నటిని చక్కబెట్టవలయునని రాజగారాపనియే కగారునామా వ్రాసియిచ్చిరి ఇట్లుండ ౧౯౩౪ డిసంబరులో రాజాగారు యిగ్లాండులో అడుగుపెట్టగానే ఆమెపై అయిష్టతతో ఆమెను జీతమియ్య నిరాకరించెనట. అయితే, మొకద్దమానామాలో చెప్పినఉద్యోగకాలము యింకను పూర్తిగానందున క్లర్కు నష్టపరిహారము కొంతకాలమునడచును కొరిజీతము మెమో చిక్కలేదట ఇట్లని ఆమె, యొకద్దమా కాలము పూర్తియు యింగ్లాండుచేసుకొని తర్వాత అక్కడి ఒక లండన్ కోర్టులో రాజుగారిపై దావాతెచ్చెను అదావావిచారణలో రాజుగారు సాక్షిబోనులో నెక్కి నేనామెను ఉద్యోగమునుండి తొలగించలేదు ఆమె ఆయింటినుండి పోయినసమాచారమే నాకుతెలియదు" అనెను వాదిపక్షం "పోయినడిసెంబరు నుండి యింతవరకు మీపై యిట్టిదావాలను తెచ్చియున్నారు" అని అడుగగా, రాజుగారు "రెండుమాత్రమే ఆరెంటిలో ౧౦వేలకొలది పౌనులు వెల్లించవలసివచ్చినది" అనెను మరలయిప్పుడు ౧౫౦౦ పౌనులకు క్లర్కు సంక్రీడలభించినది.

—

గల ౭౦గారుగడియారము బహుమతినిచ్చిరి మహారాజుగారికొనిన ౧౫౦ జతల బుట్లపై మహారాజుగారి అడ్రసు వ్రాతవేయుటకు ౩ రోజులుపట్టెను మొత్తము మహారాజుగారికి యీ యేడువారములకుగాను ౮౦౦౦ పౌనులు ఒండికిరాయ మొదలగు ప్రయాణపు ఖర్చులుగాక ఖర్చైనట్లు అంచనావేయబడినదని పత్రికా మూలములు ...

—

[illegible]

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizams Dominions.

వర్తకులకు [illegible] నిజాం రాష్ట్ర జిల్లాలలోని వర్తకుల [illegible] గోలకొండ పత్రికలో ప్రకటనము.

Vol. 10. | Monday 25—11—1935 | No. 54

యుద్ధపు త్రాసు ముల్లు అబిసీనియా వైపు మొగ్గుట

అబిసీనియా విజయముల పరంపర

లక్ష యిటలీ సైనికులు వ్యాధిగ్రస్తులగుట, తిండికి గతిలేక

[illegible] నాలుగుదినములనుండి యిక్కడి తెలిసిన యిటలీ అబిసీనియా యుద్ధసంబంధ [illegible] వార్తలను పరిశీలించిన యిటలీక [illegible] అబిసీనియాకు [illegible] విశేషముగ [illegible]. [illegible] సేనలు ఉత్తరరంగమున మకాలీ ప్రాంతమున, దక్షిణరంగమున గోరా హై ప్రాంతమును చేరుటతో యుద్ధము త్రాసు [illegible] ముల్లు అబిసీనియా యుందు వైపునకే మొగ్గుచున్నదని చెప్పవచ్చును.

దక్షిణ రంగమందు హరారు, జజీగ ప్రాంతమున కుంభవర్షము కురిసి పాపానుదిని వెల్లువలై పారుచుండుటవలన ఆ ప్రాంతము లో యిటలీసేనలు ముందుకు నడువజాలకున్నవి. ఇటలీవారి టాంకులు (మరఫిరంగులు) కొన్ని బురదలో చిక్కుకొని పోయినవనియు యిటలీ సైనికులలో మలేరియా వ్యాధి అధికముగ వ్యాపించుచున్నదనియు హరారునుండి నవంబరు [illegible] వాడు వెడలిన రూటరువార్త తెల్పుచున్నది.

అబిసీనియుల సైనిక సన్నాహములు

అబిసీనియులు చాల ఉత్సాహముతో సైనిక సన్నాహముల గావించుచున్నారు. వారికి యితర దేశములనుండి ఆయుధసామగ్రి రావచ్చునని జాతిసమితి నిర్ణయించుటచే వారికిప్పటికి చాల అనుకూలమేర్పడినది. మకాలి నగరమునకు [illegible] మైళ్ల దూరమున అంబాల [illegible] అబిసీనియా సేనలు యిటలీసేనల నెదిరించుటకై సన్నాహముల చేయుచుండెననియు, ఇప్పటికి యిటలీసేనలు అబిసీనియాలోనికి [illegible] మైళ్ల దూరములోనికి వచ్చియుండెననియు, [illegible] యిటలీయులు [illegible] అబిసీనియులు [illegible] యిటలీసేనల నెదిరించ [illegible] తేదినాటి ఆస్మారవార్త తెల్పినది. మకాలి సమీపమునను [illegible] ప్రాంతమున [illegible] రాసు [illegible] వేలమంది సైనికులను [illegible] తేదినాటి మకాలి [illegible]. మకాలిక దక్షిణమున [illegible] వేల అబిసీనియులగు సైనికులు [illegible] తేదినాటి అస్మార వార్తలో నున్నది.

ఇటలీ సన్నాహములు

ఇటలీవారు అబిసీనియాలో నెట్టి యుద్ధసన్నాహములనుగాని చేయుచున్నట్లు వారి [illegible] జాతిసమితి సభ్యతగల దేశములు యిటలీపై ఆంక్షలను ప్రయోగించుటచే యిటలీకి అవసరమైనట్టి సామగ్రి విదేశములనుండి [illegible] ఆగిపోవుచున్నది కావున, అట్టి సామగ్రిని దేశమునందే సమకూర్చుకొనుటకై యిటలీ ప్రభుత్వమువారు యేర్పాట్లు గావించుటలో నిమగ్నులై యున్నారు. ఆహారపదార్థములు స్వదేశమునుండి రావలసినవి [illegible] మంచి దృఢగాత్రులందరును యిపుడు సైనికులుగ వెళ్లియుండుటచే యిపుడు చిక్కుపడినందున యిప్పుడు [illegible] వేలమంది సైనికులు [illegible] పనిచేయుటకు యిటలీ ప్రభుత్వమువారు ఉత్తరువులొసగినట్లు తెలియుచున్నది. ముఖ్యముగ యిటలీ జనములకు అవసరమగు ఆహారాది పదార్థములను తమ దేశములోనే పనిచేసి సన్నద్ధముచేసికొని యితర దేశాలపై [illegible] ఆపేక్షించకూడదని [illegible]

[illegible] ప్రభుత్వము తెచ్చిన కో జాతిసమితి [illegible] సామ్రాజ్యకాంక్షా సమస్యను చాల నేర్పుతో పరిష్కరించెనని గర్వించవచ్చును. మకాలిని శత్రువు [illegible] నిజముగ [illegible] వని యిటలీ సేనలు [illegible] నున్నది."

యుద్ధావశేషములు

మకాలిక దక్షిణమున [illegible] లో యిటలీ సైనికులు [illegible] తమకు కావలసిన ధాన్యములను, పశువులను [illegible] తీసికొనినందున అబిసీనియులు తిరుగబడిరనియు, యిటలీ విమానములు యిదిచూచి పైనుండి బాంబులవర్షము కురిపించెననియు నవంబరు [illegible] నాటి అడిస్ అబాబా వార్తవలన తెలియుచున్నది. [illegible] అబిసీనియా సేనానిఫిటర్ అలి [illegible] సేనలతో యిటలీసేనల నెదిర్చినపుడు ఘోరయుద్ధము జరిగెననియు, యిటలీవారు అబిసీనియా సైనికులను నాయకునితోకూడ పట్టుకొనిరనియు, నాయకుడు యిటలీవారికి చిక్కుటకిదే ప్రథమమనియు [illegible] తెలిపినది.

అబిసీనియులపై [illegible]

నవంబరు [illegible] తేది అస్మారలో [illegible] యమునుండి [illegible] యిటలీవిమానములు లేచి పోయినవి. అందు ముసోలిని గారి అల్లుడు కౌంటు సియానో, కుమారులు యిరువురును ఉండిరి. మకాలికి దగ్గర [illegible] వేలమంది అబిసీనియా సైనికులు [illegible] విమానములు నేలపట్టున [illegible] అడుగుల [illegible] బాంబులను వర్షించెననియు, కొన్ని విమానములనుండి మరతుపాకులు [illegible] ననియు, ఇదంతయు అబిసీనీయులకు ఆకస్మికమగుటచే వేలకొలదిమంది అబిసీనీయులు మరణించిరనియు, అబిసీనియుల [illegible] సామగ్రి, యుద్ధవ్యూహములు భగ్నము [illegible] ఆస్మారవార్త తెల్పుచున్నది. ఈ వాడివిషయమై కౌంటుకియనోగారు [illegible] నిధికి చెప్పిన దేమనగా మొదట అబిసీనియులు యిటలీవారి విమానములపై తుపాకుల కాల్చిరట [illegible] విమానమునకు [illegible] తుపాకి గుండ్లు [illegible] తగిలెనట, మొత్తము [illegible] తుపాకి గుండ్లు [illegible] విమానములకు తగిలెనట. కౌంటుసియానో గారి [illegible] చిల్లిపడి [illegible] చిల్లిపడి [illegible] మకాలి చేర్చినట, ఆక్కడియుండొక విమానమెక్కి అస్మార చేరెనట, అదే కౌంటుసియానో గారి విమానములో ఒక పనివానికి [illegible] తగిలెనట, [రుద్రకోళము [illegible] మరణించెను]—యింత [illegible] అబిసీనియులు యుద్ధమందుటచే [illegible]

బుల వర్షము వేయబడెనట, [illegible] వేలమంది అబిసీనియులు మరణించిరట కాని అబిసీనియా ప్రభుత్వమువారు [illegible] ప్రకటించిన దేమనగా యిటలీవిమానములు కనపడగానే అబిసీనియులు దాగుకొనిరట. [illegible] మందిమాత్రమే మరణించిరట, [illegible] మందికి గాయములు తగిలెనట


అబిసీనియుల విజయములు

దగాబరు సమీపమున అబిసీనియులకు [illegible] అనలే నగరమునకును దగాబురునకు మధ్య నడి [illegible] ప్రాంతమున [illegible] సైనికులతో యిటలీసేనల నెదిరించిరి. రాసు [illegible] గారి సేనలు [illegible] వేల అడుగులయెత్తున నుండి [illegible] ఘోరయుద్ధము జరిగిన తర్వాత శత్రువుల [illegible] రాసు గారు తమ సేనలను [illegible] చేర్చిరని [illegible] తేదినాటి మకాలీవార్తలో కలదు. [illegible] తేదినాడు [illegible] అబిసీనియా సైనికులు యిటలీసేనల నెదిర్చి, [illegible] నష్టము కలిగించిరని [illegible] తేదినాటి అస్మారవార్త [illegible].

ఇటలీ సైన్యాధిపతి మరణము

మకాలేనుండి [illegible] సాగుచున్న ఇటలీసైన్యముపై అబిసీనియులు, పొదలనుండి, గుహలనుండి ఒక్కుమ్మడిమీదపడి [illegible] మొదలుపెట్టిరి. [illegible] కొందరు ఇటలీ సైన్యాధిపతితో బాటుగ సైనికులుగూడా మరణించిరి. [illegible] ఇటాలీయులు మకాలితట్టు పారిపోయిరని అడిస్ అబాబా నుండి వచ్చిన ప్రభుత్వ ప్రకటన దెల్పుచున్నది

[illegible] సెకండ్లలో భూప్రదక్షిణము



పారిస్‌లో బాలురకు భూగోళశాస్త్రము నేర్పుచుటకు, ఉపాధ్యాయుడు క్రిందనిలుచుండి విద్యార్థులను పెట్టెపై గోళమును [illegible] చూపుచున్నట్లు [illegible].

నవంబరు [illegible] తేదినాడు అబిసీనియా [illegible] కొండ పెద్ద యిటలీ సేనలను హఠాత్తుగ యెదిరించగా, మధ్యాహ్నమువరకు ఘోరయుద్ధము జరిగెననియు, యిటలీ సైనికుల [illegible] మరణించిరనియు, మిగిలిన సేనలు [illegible] హరారునుండి [illegible] తేదీ [illegible] వార్తలో నున్నది. [illegible] యిటలీసేనలింకను [illegible]

[illegible] శత్రుసేనల నెదిరించుచుండిన రాసు [illegible] మకాలి

అస్మారాలో [illegible] నవంబరున ఒక సైనికుని అభిప్రాయ [illegible] అబిసీనియావారి సామర్థ్యమై [illegible] యిప్పుడు యుద్ధమునుండి [illegible] రాకాలము రాగానే ఇటాలీయులు అష్టకష్టముల బెట్టుటసులభము. అబిసీనియులు విడివిడిగా పోట్లాడి, వెనుకకుజరుగుటలో [illegible] గుర్తించినారు. ఇందుకు [illegible] రాస్ సేయుం తన సైన్యమును [illegible] పంచి [illegible]

[illegible] చూడుము

Printed and Published by G. Ramakrshna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor: K. Balakrshna Reddy.